# కావ్య న్యాయం

★

రచన : డాక్టర్ జె. భాగ్యలక్ష్మి.



సుష్మ చాలా అందంగా ఉంటుంది. ఎప్పుడూ నవ్వుతూ తుళ్ళుతూ ఉంటుంది. చీకూ చింతా లేనట్లు ఉంటుంది. సుష్మతో నా పరిచయం తమాషాగా జరిగింది. రోజూ ఒకే బస్సుస్టాపులో తొమ్మిది గంటల బస్సుకోసం నిల్చునే వాళ్ళం. ఒకే బస్సు ఎక్కేవాళ్ళం. ఒకే బస్సుస్టాపులో దిగేవాళ్ళం. ఆ తర్వాత ఆమె దారి ఆమెది, నా దారి నాది. ఒకటి రెండు రోజులు చూపులతో పలకరింపులు. మూడోరోజు కనిపించీ కనిపించని నవ్వు. ఆ తర్వాత అసలు పరిచయం.

ఆ రోజు బస్సు ఎక్కటంలో ఆమె పూలరుమాలు జారిపోతే నేను తీసి ఇచ్చాను.

థ్యాంక్సు అంది చిరునవ్వుతో. తనుకూర్చున్న సీట్లోనే స్థలం చూపించింది. ఎక్కడ పని చేస్తున్నారు అని అడిగింది. ఫలానా ఆఫీసులో క్రొత్తగా చేరాను అని చెప్పాను.

మీరు ఏకాలేజిల్లో చదువుతున్నారు అని అడిగాను, ఆమె చేతుల్లోని పుస్తకాల దొంతర చూసి.

ఫలానా లేడీస్ కాలేజీలో అని చెప్పింది. బి. యస్. సి. ఫైనలియరట పేరు సుష్మ.

ఆ పరిచయం స్నేహంగా మారింది. ఒకర్ని ఒకరు విజిట్ చేయటం దాకా వచ్చింది. సుష్మ తండ్రి సెంట్రలు గవర్నమెంటులో పెద్ద ఆఫీసరు. విశాలంగా, చక్కగా ఉన్న క్వార్టర్సులో ఉంటున్నారు. సుష్మ ఒకతే ఆయన సంతానం.

ఒకసారి సుష్మ, నేను షాపింగుకు వెళ్ళాము. ఎండ మండిపోతోంది. బాగా దాహం వేస్తోంది వీధి ప్రక్కన ఉన్న షాపు దగ్గర కూల్ డ్రింకు కోసం ఆగాము. బాటిల్సు చేతిలో పట్టుకోగానే

(తరువాయి 77 పేజీలో)

(16 వ పేజీ తరువాయి)

ఎవరో నా చెయ్యి లాగుతున్నట్లు అనిపించింది. వెనక్కి చూడగానే నాకు ఒళ్ళుమండింది. జీబురుతలతో ఉన్న మురికి పిల్ల, మురికి చెయ్యి ముందుకు చాపింది. "ఛీ! పో" అన్నాను.

సుష్మ చూసింది. కాంపాకోలా తాగుతావా? అని అడిగింది ఆ పిల్లను.

ఆ పిల్ల తెల్లబోయింది. షాపువాడికి చెప్పి ఇంకో బాటిలు ఆ పిల్లకు ఇప్పించింది.

మేమివతలికి వచ్చేశాం, నేను చాలా గిల్టీగా ఫీలవుతున్నాను. నేను "ఛీ" కొట్టిన ముష్టి పిల్లపై సుష్మ అంతదయ చూపిందంటే నాలోని కుసంస్కారాన్ని వేలెత్తి చూపినట్లే కదా!

ఏదో ఆలోచిస్తున్నావు అంది సుష్మ.

ఏం లేదు సుష్మా.

ఏం లేక పోవటమేం, ఏదో ఉంది.

ఇందాకా నేను పొమ్మన్న ముష్టిపిల్లకు రూపాయి పెట్టి కూల్ డ్రింకు ఎందుకు ఇప్పించినట్లు? నన్ను కించపరచాలనే కదూ!

నో శ్యామా, అలా అనుకోకు. మనకెంత దాహంగా ఉందో దానికీ అంతే దాహంగా ఉంటుందని...

అంత దయగలదానివి డబ్బులివ్వక పోయావా? దాని ఆకలి కడుపుకు కాంపాకోలాతో ఊరట దొరుకుతుందా? ఐయామ్ సారీ, నాకు ఆ ఆలోచనే రాలేదు.

ఆ తర్వాత మేము షాపింగ్ ధ్యాసలో పడిపోయాము.



PIN KNITTING CO., TIRUPUR-638602

Grams : "GUNTUCERGAL" Phone : 21941

PINTEX

★ JATTIES
&
★ DRAWERS

ARE THE BEST IN THE MARKET

MADRAS SALES DEPOT :--

Srinivasa Perumal Sannidhi 2nd St. (Upstair)

Royapettah :: Madras-14.

Branch : 1-3-166, Raja Mudaliar St., Kalasiguda,

Secunderabad (A.P.)

ఎండకాలం పోయింది. వానకాలం వచ్చింది. అదీ దాని దారినపోయింది. చలికాలం వచ్చింది. సుష్మ నాకొక స్వెటరు అల్లిపెట్టానంది. నా కొలతలు తీసుకోటానికి వాళ్ళింటికి పిలిచింది. ఆరోజు ఆదివారం. లోపల అడుగు పెట్టగానే సుష్మ తల్లి సుష్మను చీవాట్లు పెట్టటం వినిపించింది. లోపలికి వెళ్ళాలా వద్దా అని అనుమానిస్తూ డ్రాయింగ్ రూమ్‌లోనే నిలబడిపోయాను.

ఇంతలో సుష్మ వచ్చింది. మొహం చిన్నబోయి ఉంది. రా శ్యామా నాగదికి వెళ్దాం అంది. సుష్మ తల్లికూడా డ్రాయింగ్‌రూంలోకి వచ్చింది.

నీ స్నేహితురాలి ఘనకార్యం విన్నావా అమ్మా అంది.

ఊరుకో అమ్మా. శ్యామ విందంటే నవ్వగలదు నీవు చేసే రాద్ధాంతానికి.

నాది రాద్ధాంతమా? నువ్వు చేసిన పని బాగుందా? చూడమ్మా శ్యామా, నిరుడు చలికాలంలో కొన్న రెండు వందలరూపాయల కోటు పనిమనిషికి దానం చేసింది. రూపాయిలు చెట్టున కాస్తున్నాయా? ఈ మెకున్న దానగుణం మనకు లేకనే ఇలా ఉన్నామా? తనదేం పోయింది! రేపీపాటికి మరోకోటు కొనవలసిన బాధ్యత వాళ్ళనాన్న గారిదేకదా?


ఈ మాటలకేంలే శ్యామా. రారా నీ కొలతలు తీసుకోవాలి. అంటూ సుష్మ నన్ను తన గదికి లాక్కెళ్ళింది.

నిజంగానే నీకోటు దానం చేశావా? అని అడిగాను.

నిజమే. అమ్మను అడిగి ఇస్తే బాగుండేదేమో! అప్పుడు తను ఇవ్వనిచ్చేదే కాదు. అసలు అదంతా ఒక్క క్షణంలో జరిగిపోయింది.

సరేలే. నీసంగతి తెలిసిందేగా అన్నాను నాస్వెటరు బటన్లు అన్నీ పెట్టుకొని ముడుచుకు పోతూ.

చాలా చలిగా వుందికదూ. వుండు బ్లోవర్ ఆన్ చేస్తాను. గది వెచ్చబడుతుంది. అని అది ఆన్ చేసింది.



"మానవుడు–మహనీయుడు"

చిత్రంలో

శోభన్ – సుజాత.

ఢిల్లీ చలి అసలే అలవాటు లేదు, అందులో రెండు మూడు రోజులుగా కోల్డువేవ్ గాలులు చల్లగా వీస్తున్నాయి. టెంపరేచరు మూడు సెంటిగ్రేడులకు పడిపోయింది.

చూడు మనకే ఇంత చలిగా వుందా...అని సుమ్మ ప్రారంభించింది. నిన్న నేను కాలేజినుండి వచ్చేసరికి అలస్యమయింది. వస్తుంటే దారిలో పనిమనిషి కూతురు కనిపించింది. ఏదో పాత చీర చుట్టబెట్టుకొంది, నన్ను చూడగానే నాకు తమ్ముడు పుట్టాడు అంది.

తమ్ముడు పుట్టాడా! ఇంకేం ఆ సంతోషంలో నీకు చలికూడ తెలిసేటట్టు లేదు అన్నాను.

అబ్బ చలికి చస్తున్నాను బహెన్ జీ వున్న రెండు దుప్పట్లూ అమ్మకు కప్పేశాడు. ఈ రాత్రి ఎట్లా గడుస్తుందో. నాకెలాగో అన్పించింది. నా పైనున్న కోటు విప్పి దానికిచ్చేశాను. అది మొదట్లో వద్దంది, వాళ్ళమ్మ కోప్పడుతుంది అంది. పర్వాలేదులే నీ తమ్ముడికిచ్చాను. తీసికెళ్ళి వాడికి కప్పు అన్నాను. ఆ పళాన కోటందు


"శ్రీ బాలసుబ్రహ్మణ్యం"

IS - 325

# పంపులు-మోటార్లు

శ్రేష్ఠమైన లోహాలతో పనిపనంలో అనుభవంగల నిపుణులచే తయారుచేస్తున్నాము.



## విశేషాంశాలు

- స్వల్ప విద్యుచ్ఛక్తితో అధికంగా మంచినీళ్ళు.
- ఎక్కువ కాలం మన్నికకు నమ్మకమైనది
- నిశ్శబ్దంగా పరుగు.
- శ్రేష్ఠమైన తయారింపు.
- ఖర్చు తక్కువ.

: తయారు చేయువారు :

## బాలసుబ్రహ్మణ్యా ఫౌండరి

పటేల్ రోడ్ (ఫోన్ నెం. 24313) కోయంబత్తూరు - 641 009

ఆంధ్రప్రదేశ్ ఏజెంట్లు :—

అసోసియేటెడ్ ట్రేడర్స్ (డక్కన్) నెం. 857-2 రాష్ట్రపతి రోడ్,

సికింద్రాబాద్ (ఏ.పి.)

కొని చెంగు చెంగున దూకుతూ వెళ్ళిపోయింది.

ఇందాక పనిమనిషి మొగుడొచ్చి అమ్మను అడిగాడు, కోటు నిజంగానే ఇచ్చారా లేక పిల్లది దొంగతనం చేసిందా అని. నేను అక్కడే వున్నాను గనుక సరిపోయింది. వాడు సంతోషంగా నమస్కారం పెట్టిపోయాడుగాని అప్పటి నుండి అమ్మ నన్ను దుయ్యబట్టోంది అంటూ నవ్వింది సుష్మ.

ఏమిటో సుష్మా నీది మరీ విపరీతం. ఏ పని చేసేపుడయినా కాస్త వెనుకా ముందూ చూసుకోవూ?

మొదటి నుంచీ నేనంతే బుర్రలోకి ఏదివస్తే అది చెయ్యటమే. కాని కొంచెం అవగాహన వచ్చాకే నా ఆలోచనలు నాకే బాధాకరంగా తయారవుతాయి.

అదేమిటి?

తను కాస్త గంభీరంగా మారిపోయింది. ఈ ఆలోచన నాకెలా వచ్చిందో చెప్పలేను శ్యామా. ఎక్కడయినా నేను చదివానో, విన్నానో, లేక నాలోనే ఈ కలవరం పుట్టిందో తెలీదు. 'బర్త్ ఈజ్ యిన్ యాక్సిడెంట్' మనం ఏ ఇంట్లో, ఏ పరిస్థితులలో పుట్టామో మన చేతుల్లో ఏముంది. నేను మా పనిమనిషి ఇంట్లో పుట్టివుంటే ఏమయ్యేది? ఎవరింట్లోనో పాత్రలు తోముకోవలసివచ్చేది. అలాగే దీనావస్థలో వున్నవారిని ఎవరిని చూసినా వారే నేనయితే అనే ఆలోచన నన్ను కలవరపెట్టూ వుంటుంది. ఆ కలవరపాటును కప్పిపుచ్చుకోటానికి ఏదో చేస్తుంటాను. అది చూసేవారికి వింతగా విపరీతంగా వుంటుందనుకొంటాను. అంటూ చిరునవ్వు నవ్వింది.

తనధోరణి మళ్ళించాలని బలేదానివే. బిచ్చగత్తెలో నిన్ను చూసుకొనే బదులు లక్షాధికారిణితో పోల్చుకోక పోయావా? అన్నాను.

(సశేషం)



**

"దీపారాధన" చిత్రంలో శోభన్ బాబు – జయప్రద అల్లురామలింగయ్య.

**